చంద్రయ్యపల్లిలో సాగు చేసిన వేరుశనగ పంట

ఆరుతడి పంటలపై ఆసక్తి

- వేరుశనగ, మక్కజొన్న సాగు చేస్తున్న రైతులు
- మూడు నాలుగు నెలల్లోనే పంట చేతికి..
- గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయం

నర్సంపేటరూరల్, జూలై 13: నర్సంపేట మండలంలో రైతులు ఆరుతడి పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. మూడు నాలుగు నెలల్లోనే వేరుశనగ, మక్కజొన్న చేతికొస్తుండడంతో నర్సంపేట మండలంలోని రైతులు ఉత్సాహంగా సాగుకు శ్రీకారం చుట్టారు. ఇటీవల రైతులు వేరుశనగ, మక్కజొన్న విత్తనాలు నాటారు. దాసరిపల్లి, కమ్మపల్లి, భాంజీపేట, చంద్రయ్యపల్లి, మాదన్నపేట, నాగుర్లపల్లి, గురిజాల, ముగ్దుంపురం, చిన్నగురిజాల, జీజీఆర్‌పల్లి, భోజ్యానాయక్ తండా, ఆకులతండా, రాజపల్లి గ్రామాలు, శివారు పల్లెలు, తండాల్లో రైతులు ఎక్కువగా ఈ పంటలను సాగు చేశారు. వచ్చే సెప్టెంబర్ నెలలోనే వేరుశనగ, మక్కజొన్న పంటలు చేతికిరానున్నాయి. వాణిజ్య పంటలు సాగు చేసి నష్టాలను చవిచూసిన రైతులు.. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇటీవల కురిసిన తేలికపాటి వర్షాలు రైతాంగానికి కొంత మాత్రమే అనుకూలంగా మారాయి. ఈ దఫా కాలం కలిసొస్తుందనే గంపెడు ఆశతో రైతాంగం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టింది.

గురిజాలలో ఏపుగా పెరుగుతున్న మక్కజొన్న పంట

16 చింతలతండాలో పోలీస్ పికెటింగ్

- ప్రేమోన్మాదికి ఎవరైనా సహకరించారా అనే కోణంలో దర్యాప్తు

పోలీసులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

చెన్నారావుపేట, జూలై 13: మండలంలోని 16 చింతలతండాలో మూడు రోజులుగా పోలీస్ పికెటింగ్ కొనసాగుతున్నది. వరంగల్ సీపీతోపాటు ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సై అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామం శివారులో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి గ్రామంలోకి వచ్చిపోయే వారిని క్షణ్ణంగా పరిశీలిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిందితుడు దంపతులను హత్య చేసిన రోజు వాడిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. కాగా, హత్య చేయడానికి ముందు నిందితుడు ఎవరెవరితో మాట్లాడాడు.. ఎవరిని కలిశాడు.. 16చింతల తండాలో నిందితుడికి ఎవరైనా సహకరించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా కేసును పరిష్కరించి నిందితుడిని కఠినంగా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RENT/ LEASE

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-318972

PLOT FOR SALE

★వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327684

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-00

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రజాపాలన దరఖాస్తులను పరిష్కరించాలి

- అర్హులకు లబ్ధి చేకూరేలా చూడాలి
- కార్యాలయానికి వచ్చే వారిని గౌరవించాలి
- విధుల్లో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు
- కలెక్టర్ సత్య శారదాదేవి

ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

వర్ధన్నపేట, జూలై 13: ప్రజాపాలనలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవి అధికారులను ఆదేశించారు. వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని కమిషనర్ జోనా, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్‌కు సంబంధించి దరఖాస్తుల్లో లోపాల వల్ల అర్హులకు లబ్ధి చేకూరడం లేదనే విషయాలు తమ దృష్టికి వచ్చాయని, దరఖాస్తుల్లో ఉన్న లోపాలను త్వరగా సరి చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే వారిని గౌరవిస్తూ తక్షణమే స్పందించాలన్నారు. ఈ విషయంలో సిబ్బంది, అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

కేజీబీవీలో మొక్కలు నాటిన కలెక్టర్

ఇల్లందలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. సమస్యలను తెలుసుకోవడంతోపాటు చదువుకు సంబంధించిన విషయాలపై విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానంగా గురుకుల పాఠశాలలో ఉన్న పలు సమస్యలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని సూచించారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

ఇల్లంద శివారులో లేఅవుట్ చేసిన వారు తమ బాటను కబ్జా చేశారని గ్రామానికి చెందిన మంచోజు రాజేశ్వర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. తన భూమి పక్కనే కొంతమంది వ్యక్తులు స్థలాన్ని కొనుగోలు చేసి లేఅవుట్ ప్లాట్లు చేశారన్నారు. ఈ క్రమంలో తన భూమికి వెళ్లాల్సిన దారిని కబ్జా చేశారని వివరించారు. ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు విన్నవించాడు. దీంతో స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ విజయ్‌సాగర్, కార్యదర్శి రామారావును ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీకి చెందిన ముగ్గురి అరెస్ట్

- అధిక డబ్బు ఆశచూపి మోసం
- వివరాలు వెల్లడించిన సీఐ తుమ్మ గోపి

కాశీబుగ్గ, జూలై 13: వరంగల్‌లోని బ్యాంక్‌కాలనీకి చెందిన ఓ వ్యాపారిని మోసం చేసిన ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు. కొద్ది నెలల క్రితం బ్యాంక్‌కాలనీకి చెందిన ఓ వ్యాపారికి వాట్సాప్ కాల్ చేసి క్రిప్టో కరెన్సీలోకి మార్చి రూ. ఐదు కోట్లకు రూ. 15 కోట్లు ఇస్తానని చెప్పారు. వారి మాటలు నమ్మిన వ్యాపారి హైదరాబాద్‌కు వెళ్లి రూ. 5 కోట్లు ఇచ్చాడు. కానీ, వ్యాపారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాలేదు. మోసపోయినట్లు గ్రహించిన అతడు మట్టెవాడ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోసాలకు పాల్పడింది ఢిల్లీకి చెందిన ముగ్గురు వ్యక్తులుగా గుర్తించి అరెస్టు చేశారు. సుమిత్‌సింగ్, కరందీప్‌సింగ్, సచిన్ శుక్లాను రిమాండ్‌కు తరలించారు. అధిక వడ్డీకి ఆశపడి మోసపోవద్దని ప్రజలను కోరారు.

రోడ్డు భద్రతా చర్యలు పాటించాలి

వరంగల్‌చౌరస్తా, జూలై 13: ఆటో డ్రైవర్లు విధిగా రోడ్డు భద్రతా చర్యలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. వరంగల్ రైల్వేస్టేషన్ జంక్షన్‌లో శనివారం ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతి డ్రైవర్ ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఆటోల్లో ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

చెన్నారావుపేట, జూలై 13: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన తిమ్మరాయిన్‌పహాడ్‌లో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన మడమంచి సత్యవతికి చెందిన పాడిగేదె గ్రామ శివారులో మేతకు వెళ్లింది. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. రూ. 90 వేల నష్టం వాటిల్లినట్లు సత్యవతి తెలిపింది.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, జూలై 13: కళ్లు కనిపించవనే బాధతో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం వరంగల్-కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. శివనగర్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి తాటికొండ సునీల్‌కుమార్(52) కండ్ల సమస్యతో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకున్నా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

రుణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, జూలై 12: ప్రభుత్వం అందించే రుణాలను వినియోగించుకొని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. దీక్షకుంటలో గ్రామైక్య సంఘాల మహిళా కమ్యూనిటీ హాల్ ప్రహరీ ప్రారంభోత్సంతోపాటు రుణాలకు సంబంధించిన పత్రాలను శనివారం ఆయన పంపిణీ చేశారు. ప్రతి మహిళా సంఘానికి రూ. 15 లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తున్నామని దొంతి అన్నారు. మేకలు, గొర్రెలు, పశువులను కొనుగోలు చేయడంతో పాటు వ్యాపారాలను విస్తరించుకోవాలని సూచించారు. యూనిఫాం కుట్టడంలో దీక్షకుంట మహిళలు ముందున్నందున ఒక్కో మహిళకు రూ.15 వేలు అందేలా కార్యక్రమాన్ని రూపొందించుకొని ముందుకు వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కీర్తన, కావ్య, ఇందిరా గ్రూపులకు రూ. 15 లక్షల చొప్పున బ్యాంకు లింకేజీ రుణాలు అందించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ, నర్సంపేట మార్కెట్ కమిటీల చైర్మన్లు రావుల హరీశ్‌రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, ఏపీవో శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశ్, దీక్షకుంట ప్రత్యేక అధికారి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నాయకులు బండి శివకుమార్, లావుడ్యా తిరుమల్ చౌహాన్, ఈదునూరి సాయికృష్ణ, సింగం ప్రశాంత్, రావుల మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'రైతులపై దాడి చేసిన వారిని శిక్షించాలి'

పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు సంఘం నాయకులు

కాశీబుగ్గ, జూలై 13: లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌లో శనివారం తెల్లవారుజామున రైతులపై దాడి చేసిన గుమస్తాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంతేజార్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు రోజూ వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలను అమ్ముకునేందుకు మార్కెట్‌కు వస్తుంటారన్నారు. గీసుగొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన రైతు సయింపు వెంకటేశ్వరరావు, వంజరపల్లికి చెందిన సిరుల రవీందర్ శనివారం తెల్లవారుజామున మోడల్ కూరగాయల మార్కెట్‌కు కూరగాయలు తీసుకొచ్చిన క్రమంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందన్నారు. దీంతో మాటామాట పెరిగి కూరగాయల మార్కెట్‌లోని షాపు నంబర్ 38కి చెందిన గుమస్తాలు సునీల్, రంజిత్, వినోద్ రైతులపై దాడి చేసి గాయపర్చారన్నారు. వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్ పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి'

పర్వతగిరి/నర్సంపేట, జూలై 13: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుంచి ఏలో చేర్చాలని కోరుతూ శనివారం మండలకేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. చెరువులు, కుంటలపై ముదిరాజ్‌లకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని ప్రతి ముదిరాజ్ మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొత్తూరు రామ్మోహన్, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ అల్లాడి నర్సయ్య, జిల్లా ముదిరాజ్ మహాసభ యువత ప్రధాన కార్యదర్శి గుండా రాకేశ్, జిల్లా ముదిరాజ్ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రాజు, పర్వతగిరి మండలంలోని ముదిరాజ్ సొసైటీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. నర్సంపేటలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పొన్నం మొగిలి, ఎన్నారై శానబోయిన రాజ్‌కుమార్, జినుకల కొమ్మాలు, సోప్పరి సోమయ్య, నీరటి సదానందం, గుంటుక సోమయ్య, నరహరి పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఇనగాల వెంకట్రాంరెడ్డి

నర్సింహస్వామికి కుడా చైర్మన్ పూజలు

గీసుగొండ/సంగెం, జూలై 13: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామిని శనివారం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఆయనను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సౌజన్య, నాయకులు కొమురారెడ్డి, శ్రీనివాస్, రమేశ్, సాయికుమార్, నర్సింహ, ఎం రాజయ్య, కడారి రాజు పాల్గొన్నారు. అలాగే, ఇటీవల కుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని సంగెం మండలంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కోటేశ్వర్, ఎం.మోహన్, నల్లతీగల రవి, పులి సాంబయ్య, సురేందర్ పాల్గొన్నారు.

బీరన్న బోనాలకు నన్నపునేనికి ఆహ్వానం

కాశీబుగ్గ, జూలై 13: ఓసిటీలోని బీరన్నస్వామి ఆలయంలో ఈ నెల 17న తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న బోనాలకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆహ్వానించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో బీరన్నస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సెక్రటరీ కంచ సంపత్, ఉపాధ్యక్షుడు గౌడ నర్సింగం, కోశాధికారి అల్లె రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు కంచ రఘుపతి, కంచ చంద్రమౌళి పాల్గొన్నారు.

నన్నపునేని నరేందర్‌ను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ పోలీస్ కమిషనర్

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి: సీపీ

సుబేదారి, జూలై 13: శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. మోహర్రం, తొలి ఏకాదశి పండుగల సందర్భంగా నగర శాంతి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని వరంగల్ కమిషనరేట్‌లో సీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ మత సామరస్యతకు ప్రతీక అన్నారు. పిల్లలు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, గంజాయి నిర్మూలనకు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, నందిరాంనాయక్, తిరుమల్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

వర్ధన్నపేట, జూలై 13: మండలంలోని నల్లబెల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జక్కి కొమురయ్య తల్లి ముత్తమ్మ మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, నాయకులు దుగ్యాల మాధవరావు, ఏరుకొండ వేణుగోపాల్‌రావు, తాటికాల సురేశ్, పిట్టల రాజు, కృష్ణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కకు నీళ్లు పోస్తున్న విజయచందర్‌రెడ్డి, కాళీప్రసాద్

గీసుగొండ, జూలై 13: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు విజయచందర్‌రెడ్డి, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి కాళీప్రసాద్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని కాటమయ్య ఆలయ ఆవరణతోపాటు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మాకే నామ్ పర్ ఏక్ పెడ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో నాయకులు ములక ప్రసాద్, జానీవిక్రం, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాజిరెడ్డి, వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

కుంట నుంచి మట్టిని తీస్తున్న జేసీబీ

చెరువుల్లో యథేచ్ఛగా తవ్వకాలు

సంగెం, జూలై 13: మండలంలో మట్టి దందా మూడు పూలు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. భూ బకాసురులు చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఎస్సారెస్పీ కెనాల్ భూములు, చెరువు, కుంటల్లో మొరం తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాంచందాపురంలోని తీసురు కుంటలో మట్టి మాఫియా జేసీబీలతో తవ్వి గొయ్యిలుగా తయారు చేస్తోంది. ప్రశ్నిస్తే జేసీబీ, ట్రాక్టర్ల యజమానులు బెదిరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చెరువులు, కుంటలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

మైనార్టీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

కరీమాబాద్, జూలై 13: కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి శనివారం జక్కలొద్దిలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

సుధాకర్(ఫైల్)

కరీమాబాద్, జూలై 13: రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందిన ఘటన మామునూరులో జరిగింది. గ్రామానికి చెందిన వడ్డేపల్లి సుధాకర్(57) హోంగార్డుగా పని చేస్తున్నాడు. శనివారం విధులకు వెళ్తున్న క్రమంలో మామునూరులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మందులు అందజేస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

కరీమాబాద్, జూలై 13: ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కార్పొరేటర్ పల్లం పద్మ కోరారు. బీఆర్‌నగర్‌లో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని పద్మ కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజ

ఖిలావరంగల్, జూలై 13: శివశక్తి వినాయక మందిర్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన రహదారి ఖిలావరంగల్ వై జంక్షన్‌లో 18 అడుగుల ఒక అంగుళం అభయాంజేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్‌యాదవ్ దంపతులు భూమి పూజ చేశారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

కాశీబుగ్గ, జూలై 13: మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మట్టెవాడ సీఐ తుమ్మ గోపి 14 సెల్‌ఫోన్లను అప్పగించారు. గత నెలలో మొబైళ్లను పోగొట్టుకున్న బాధితులు మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెంట్రల్ ఇక్విప్‌మెంట్ అడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి స్మార్ట్‌ఫోన్లను కనుకొన్నట్లు తెలిపారు. గతంలో 80 మొబైళ్లను ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అప్పగించినట్లు వెల్లడించారు. ఇందులో కొన్ని ఫోన్లను బీహార్ నుంచి తెప్పించామన్నారు. మొబైళ్ల మిస్సింగ్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు.

నగరంపై పోలీసుల నిఘా

సుబేదారి, జూలై 13 : వరంగల్ నగరాన్ని పోలీసులు దిగ్బంధించారు. కొద్ది రోజులుగా నగరంలో నేరాల సంఖ్య పెరగడంతో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను కట్టడి చేయడానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా చర్యలు చేపట్టారు. సీపీ ఆదేశాలతో పోలీసులు ఎక్కడికక్కడ నగరాన్ని శనివారం రాత్రి ఆధీనంలోకి తీసుకున్నారు. వరంగల్, హనుమకొండ బస్‌స్టేషన్లు, వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన